WWW.TELUGUJYOTHIDAILY.IN
www.epapertelugujyothidaily.in
PRGI NO TGTEL/25/A2223

TJ99 NEWS
అనుక్షణం జనం కోసం

# తెలుగు జ్యోతి

అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు నపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. కలిగినవారు సంప్రంచగలరు

సెల్ : 97009 59506

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 75 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | శనివారం 25 జూలై 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM



## లద్దాఖ్, కశ్మీర్‌లో చైనా అక్రమ ప్రాజెక్టులపై భారత్ సీరియస్

- పాక్ సింధు జలాల ఒప్పందంపైనా కీలక ప్రకటన
- జమ్ముకశ్మీర్, లద్దాఖ్‌లో చైనా ఆక్రమణలపై భారత్ ఆగ్రహం
- సరిహద్దుల్లో శాంతితోనే ద్వైపాక్షిక సంబంధాలు బలపడుతాయని ప్రకటన
- సింధు జలాల ఒప్పందం అమలుపైనా కీలక వ్యాఖ్యలు



## లీక్‌లకు చెక్ పెట్టే బిల్లుకు
# కేంద్ర కేబినెట్ ఆమోదం

- జైలు శిక్షలు, జరిమానాలు మరింత పెంపు!
- కేంద్ర క్యాబినెట్ సమావేశంలో పేపర్ లీక్‌లపై చర్చ
- 2024 ప్రవేశ పరీక్షల అక్రమ పద్ధతుల నివారణ చట్టంలో కీలక సవరణలకు సిద్ధం
- దోషులకు కఠిన జైలు శిక్షలు, భారీ జరిమానాలు విధించే అవకాశాలు



## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు కేంద్రం నో?

- స్పష్టం చేసిన ప్రభుత్వ వర్గాలు!
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు సుముఖంగా లేని కేంద్రం
- నీట్ లీక్ వివాదంలో ప్రధాన్ రాజీనామాకు పట్టుబడుతున్న సీజేపీ
- నష్టపరిహారం, కేసుల ఉపసంహరణకు ప్రభుత్వం సూత్రప్రాయ అంగీకారం

# రోడ్డు భద్రతకు ప్రత్యేక బ్యూరో

- ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు భద్రత పర్యవేక్షించేలా సంస్థాగత నిర్మాణం
- రెండు లేదా మూడు నెలలకోసారి ట్రాఫిక్ క్రమబద్ధికరణపై సమీక్ష
- స్మార్ట్ సిగ్నలింగ్ విధానంపై సమగ్రంగా అధ్యయనం
- డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపేందుకు కఠిన నిబంధనలు తీసుకురావాలి
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్

రాష్ట్రంలో ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు భద్రత పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా ఒక బ్యూరోను ఏర్పాటు చేయాలని అధికారులను ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రవాణా వ్యవస్థను సమగ్రంగా అధ్యయనం చేసి ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు భద్రత పర్యవేక్షణ కోసం ఏర్పాటు చేసే ఈ బ్యూరోకు సంస్థాగత నిర్మాణం ఉండాలని సూచించారు. ఎంసీఆర్ హెచ్ఆర్డీలోని బోధి పెవిలియన్‌లో ఈ అంశంపై ఆయన ఉన్నతాధికారులతో సమీక్షించారు. రాష్ట్రంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణతో పాటు మాదక ద్రవ్యాల నిరోధం, భద్రత కమిటీల ఏర్పాటుపై ఈ సందర్భంగా అధికారులకు - మిగతా3లో




## యువత పోరాటాన్ని మలినం చేయొద్దు

- ఢిల్లీలో జరిగిన పరిణామాలు చూస్తే ఎవరూ చలించకుండా ఉండరు
- ఇందిరాపార్కు వద్ద బీఆర్ఎస్ నిరసన కార్యక్రమం
- ఢిల్లీ ఘటనలకు వ్యతిరేకంగా విద్యార్థులకు సంఘీభావంగా నిరసన
- విద్యార్థులకు సంఘీభావం తెలిపిన కేటీఆర్
- పీఎం మోదీకి భయపడి సీఎం రేవంత్ కొట్లాడటం లేదు

హైదరాబాద్

మోదీపై పోరాడుతుంటే ఇక్కడ చోటా భాయ్‌కు ఎందుకు కోపమని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. ఢిల్లీలో పార్టీలకు అతీతంగా నిరసనలు కొనసాగుతున్నాయని అన్నారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత కదం తొక్కుతున్నారని వివరించారు. ఢిల్లీ జంతర్? మంతర్ వద్ద యువత గళం విప్పుతున్నారని అన్న ఆయన, విద్యార్థుల పోరాటానికి అండగా ఉండేందుకే నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు. ఢిల్లీలో విద్యార్థులు, యువతపై లాఠీఛార్జ్‌కు నిరసనగా వారి - మిగతా3లో

# తెలంగాణపై ఎల్‌నినో పడగ



- 11,151 గ్రామాల్లో వర్షాల మాటే లేదు!
- 23 జిల్లాల్లో ఇంకా వర్షాభావమే
- 53 రోజుల వానాకాల సీజన్‌లో వర్షాలు కురిసింది 27 రోజులే
- ప్రభుత్వానికి వ్యవసాయ శాఖ నివేదిక

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో 12,760 రెవెన్యూ గ్రామాలు ఉండగా, కేవలం 1,609 గ్రామాల్లో మాత్రమే వ్యవసాయ పనులు కొనసాగుతున్నాయి. ఏకంగా 11,151 గ్రామాల్లో తీవ్ర నైరాశ్యం నెలకొంది. ఎల్?నినో ప్రభావంతో ఈ గ్రామాల్లో వర్షాల మాటే లేదు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 2,320 గ్రామాల్లో ఒక మోస్తరు, 7959 గ్రామాల్లో తీవ్రంగా, 892 గ్రామాల్లో అత్యంత తీవ్ర లోటు ఉంది. మొత్తంగా చూస్తే ప్రస్తుత వానాకాలం సీజన్?లో గురువారం వరకు 23 జిల్లాల్లో ఇంకా వర్షాభావమే ఉంది. మిగిలిన పది జిల్లాల్లోనూ సాధారణ వర్షపాతమే - మిగతా3లో



## విద్యార్థులను హెచ్చరించే ధైర్యమా?

- యూనివర్సిటీలపై రాహుల్ ఫైర్
- విద్యార్థులను హెచ్చరించడానికి విశ్వవిద్యాలయాలకు ఎంత ధైర్యమని రాహుల్ ప్రశ్న
- ఇది ప్రజాస్వామ్య హక్కులను అణిచివేసే ప్రయత్నమని వెల్లడి

# దూరంగా నిర్మిస్తే నిరుపయోగమే!




- హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్లను నివాస ప్రాంతాల్లోనే నిర్మించాలి
- క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష
- ఓఆర్ఆర్ లోపల నిరుయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలు గుర్తించాలి
- పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖల స్థలాలను తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఆదేశం

హైదరాబాద్

క్యూర్(కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ) పరిధిలోని నివాస ప్రాంతాల్లోనే ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం ఓఆర్ఆర్ లోపల నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలు గుర్తించాలని చెప్పారు. పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖల స్థలాలను తీసుకుని ఆ శాఖలకు వేరే చోట భూ కేటాయింపులు చేయాలన్నారు. హైదరాబాద్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో వివిధ శాఖలకు సంబంధించిన స్థలాలు గుర్తించినట్లు అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. జనావాసాలకు దూరంగా ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తే - మిగతా3లో

## జంతర్ మంతర్‌లో అంటువ్యాధుల ముప్పు

- జులై 20 నిరసనకారులను గుర్తించే వేటలో పోలీసులు
- రంగంలోకి అదనపు బలగాలు
- హింసాకాండ ముందస్తు ప్రణాళికతో జరిగిందా, ఆకస్మికంగా చెలరేగిందా అని నిర్ధారించడానికి పోలీసు ప్రయత్నాలు
- అనుమానితుల కదలికలను గుర్తించేందుకు సన్నాహాలు
- రంగంలోకి అదనపు బలగాలు



# ఘనంగా పురుషోత్తపురం జడ్పీహెచ్ఎస్ లో “మెగా పేరెంట్స్ డే”

**జనసేన మండల పార్టీ అధ్యక్షుడు మరియు (పిఎసిఎస్) డైరెక్టర్ పైడి మురళీ మోహన్**

**తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:**

శ్రీకాకుళం జిల్లా, సరుబుజ్జిలి మండలం, పురుషోత్తపురం గ్రామ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈరోజు “మెగా పేరెంట్స్ డే” కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన మండల పార్టీ అధ్యక్షుడు మరియు (పిఎసిఎస్) డైరెక్టర్ పైడి మురళీ మోహన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈరోజు వేదికపై బహుమతులు తీసుకుంటున్న మిమ్మల్ని చూస్తుంటే రేపటి భవిష్యత్తు మీ చేతుల్లో ఉందని గర్వంగా ఉంది. బాగా చదవండి. కష్టపడండి. మీ కలలు పెద్దవిగా ఉండాలి. మన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చెప్పినట్టు ‘దేశాన్ని మార్చేది మీరే’” అని పిల్లలకు స్ఫూర్తినిచ్చారు. తల్లిదండ్రులను ఉద్దేశించి... “మీరు పడే ప్రతి కష్టం, చేసే ప్రతి త్యాగం వృథా కాదు. మీ బిడ్డల చదువు కోసం కూటమి ప్రభుత్వం ‘తల్లికి వందనం – ?15,000’, ‘ఉచిత కిట్’, ‘డిజిటల్ క్లాసులు’ లాంటి పథకాలు ఇస్తుంది. వాటిని సద్వినియోగం చేసుకోండి. మీకు ఏ సమస్య ఉన్నా జనసేన మండల అధ్యక్షుడిగా. (పిఎసిఎస్) డైరెక్టర్ గా నేను ఎప్పుడూ అండగా ఉంటాను” అని భరోసా ఇచ్చారు. ఉపాధ్యాయులను అభినందిస్తూ... “మీరు చేస్తున్న విద్యాదానం అమోఘం. మీ వల్లనే మన పిల్లలు ఇలా రాణిస్తున్నారు. మన పాఠశాలలో ఉన్న బెంచీల సమస్య, తాగునీరు, ఆట స్థలం లాంటి లోటుపాట్లను నా దృష్టికి తీసుకురండి. వాటిని కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా పరిష్కరించే బాధ్యత నాది” అని హామీ ఇచ్చారు. చివరగా “పిల్లలను చదివించండి. వారి కలను కాపాడదాం. ఆ బాధ్యత మన అందరిదీ” అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.








## నీట్ పేపర్ లీక్‌కు నిరసనగా చేగూర్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బంద్




**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 24**

ఢిల్లీలో జరిగిన నీట్ పేపర్ లీక్ ఘటనకు నిరసనగా ఎన్ఎస్‌యూఐ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. నందిగామ మండలంలోని చేగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎన్ఎస్‌యూఐ నాయకులు శుక్రవారం బంద్ చేయించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నీట్ పేపర్ లీక్ ఘటన దేశవ్యాప్తంగా విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చిందని అన్నారు. విద్యార్థుల కష్టాన్ని వృథా చేసే ఇటువంటి ఘటనలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, భద్రతను నిర్ధారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందిగామ మండల ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు మొగిలిగిద్ద దేవేందర్ గౌడ్, చేగూర్ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు మంగలి రవితేజ, నందిగామ మండల యూత్ అధ్యక్షుడు వడ్ల వెంకట్ చారి, యూత్ వైస్ అధ్యక్షుడు మంగలి మహేష్, వెంకమ్మగూడ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు గుండాల కృష్ణ, పవన్, వేణు, అనిల్, అక్షయ్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్‌సీఎన్ ఫౌండేషన్‌లో అనాధ వృద్ధులకు ఉచిత కంటి పరీక్షలు







**20 మందికి శుక్లా ఆపరేషన్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ మామిడి భీమరెడ్డి**

**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 24**

అనాధ వృద్ధులకు మెరుగైన కంటి ఆరోగ్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఎఫ్‌సీఎన్ ఫౌండేషన్‌లో భవాని కంటి వైద్యశాల, శ్రీ సత్య లయన్స్ కంటి వైద్యశాల, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, జనజాగృతి సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో కంటి శుక్లాలతో బాధపడుతున్న 20 మంది అనాధ వృద్ధులను గుర్తించి, అటల్ వయో అభ్యుదయ యోజన (ఏవీవైఏవై) సహకారంతో వారికి పూర్తిగా ఉచితంగా కంటి శుక్లా ఆపరేషన్లు నిర్వహించారు. ఈ పథకం ద్వారా ఇప్పటివరకు 300 మందికి పైగా పేదలు, వృద్ధులకు ఉచితంగా శుక్లా ఆపరేషన్లు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ మామిడి భీమరెడ్డి మాట్లాడుతూ, అనాధలు, నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు అందించడంలో అటల్ వయో అభ్యుదయ యోజన, భవాని కంటి వైద్యశాల, శ్రీ సత్య లయన్స్ కంటి వైద్యశాల అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. సేవా కార్యక్రమాలకు తోడ్పడుతున్న అన్ని సంస్థలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డి నాయక్, లయన్స్ క్లబ్ ఆఫ్ మానకోట చైర్మన్, డాక్టర్ కవిత, ఎన్. ప్రవీణ్, జనజాగృతి సొసైటీ రాష్ట్ర



ప్రధాన కార్యదర్శి, డాక్టర్ వెంకన్న బాబు, జనజాగృతి సొసైటీ రాష్ట్ర కోశాధికారి ఎం. జ్యోతి, మహిళా అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ ప్రభుత్వ పాఠశాలకు గ్యాస్ స్టవ్, సిలిండర్ విరాళం





**విద్యార్థులే భావి భారత రథసారథులు: సర్పంచ్ చిట్టెడి నరసింహ రెడ్డి**

**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 24**

కొత్తూరు మండలంలోని మల్లాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కట్టెల పొయ్యిపై వండుతున్న విషయాన్ని గమనించిన గ్రామ సర్పంచ్ చిట్టెడి నరసింహ రెడ్డి వెంటనే స్పందించి, పాఠశాలకు గ్యాస్ స్టవ్‌తో పాటు గ్యాస్ సిలిండర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిట్టెడి నరసింహ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన సహాయాన్ని భవిష్యత్తులో కూడా అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ విక్రం రెడ్డి, పాపిరెడ్డి, జయేందర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, సుభాష్ రెడ్డి, కమల్ రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు సునీత, వెంకటేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్‌సీఎన్ అనాధాశ్రమంలో ఘనంగా కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలు

**ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన సేవా కార్యక్రమం**

**వృద్ధులకు స్వయంగా భోజనం వడ్డించిన బీఆర్ఎస్ నాయకులు**

**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 24**

షాద్‌నగర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ 50వ జన్మదినాన్ని పురస్కరించుకుని షాద్‌నగర్ పట్టణంలోని ఎఫ్‌సీఎన్ అనాధాశ్రమంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో నివసిస్తున్న వృద్ధులకు ప్రత్యేక భోజనాన్ని ఏర్పాటు చేసి, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు స్వయంగా భోజనం వడ్డించి మానవత్వాన్ని చాటారు. కేటీఆర్ జన్మదినాన్ని సేవా దినోత్సవంగా నిర్వహిస్తూ సమాజంలోని అనాథలు, వృద్ధులు, నిరుపేదలకు అండగా నిలవాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తెలిపారు. ప్రజా సేవలో కేటీఆర్ మరింత కాలం ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షిస్తూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని వృద్ధులతో ఆప్యాయంగా మమేకమయ్యారు. వారితో కలిసి భోజనం వడ్డించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సేవా కార్యక్రమాల ద్వారానే నాయకుడికి నిజమైన జన్మదిన శుభాకాంక్షలు తెలిపినట్లవుతుందని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గౌస్ జానీ, వాణి పాండురంగ రెడ్డి, బీఎస్ సుధీర్, నందారం అశోక్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు చింటూ ప్రతాప్ రెడ్డి, ఈశ్వర్ రాజు, యుగంధర్, కానుగు అనంతయ్య, నందకిశోర్, చెట్ల నరసింహ, చిన్న యాదగిరి, సర్పంచులు కిరణ్



కుమార్ గౌడ్, భూపాల్ రెడ్డి, నాగిళ్ల వెంకటేష్, మహదేవ్ రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచులు తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, శేఖర్ పంతులు, మాజీ ఎంపీటీసీ అశోక్ రెడ్డి, భైకాని శివ, యాదవ్ రెడ్డి, ఆంజనేయులు యాదవ్, తుకారాం, లడ్డు, మన్మధరెడ్డి నాగరాజు, వెంకటేష్, పల్లటి కృష్ణయ్య, కేశంపేట మురళి, రాంచందర్ నాయక్, నరేందర్ రెడ్డి, కాటికె నరేందర్, అబ్బీ, శ్రీనివాస్, హన్మయ్య, చిన్న నాయక్, ప్రవీణ్, వినోద్ నాయక్, రతన్ నాయక్, సంతపూర్ అశోక్, శశి, ఆల్వాల్ శేఖర్, బద్రు నాయక్, శేఖర్ యాదవ్, వేములనర్వ మల్లేష్, మీది గడ్డ బాబురావు, రమేష్ నాయక్, ఎదిర గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి దామోదర్ రెడ్డి, ముష్టిపల్లి గ్రామ సర్పంచ్ జంగయ్య, మల్కాపూర్ గ్రామ సర్పంచ్ రవి, మాజీ సర్పంచులు శ్రీశైలం, హరి నాయక్, నర్సింహులు, పెద్ద ఎల్కిచర్ల ఉపసర్పంచ్ గుడిసె బాలరాజ్, తుమ్మలపల్లి ఉపసర్పంచ్ శేఖర్, మాజీ ఎంపీటీసీ రమేష్, జగదీష్, మాన్య నాయక్, నవీన్ పటేల్, జాకారం మల్లేష్, చందు నాయక్, గోవింద్, సలీమ్ భాయ్, బిలాల్ భాయ్, దినేష్ సాగర్,







రామ్‌చందర్, అల్లాడ శేఖర్, నడికుడ సంతోష్ యాదవ్, సరికొండ మల్లేష్, తమ్మకొండ సురేష్, గోపాల్ గౌడ్, ఇబ్రహీం లడ్డు, కొమరేష్, అన్మరీ రాజు, శేఖర్, ఎలికట్ట మహేష్, భరత్, శివ, నాగేష్, సిద్ధిక్, కొందుర్గు మండలానికి చెందిన మహాదేవపూర్ సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి, విశ్వనాథపూర్ సర్పంచ్ సుందు రాములు, డిప్యూటీ సర్పంచ్ బాలరాజ్, గోనె నర్సింహ రెడ్డి, హరీశ్వర్ రెడ్డి, శివకిరణ్ రెడ్డి, గోనె వీరేందర్ రెడ్డి, ఎడ్ల రవి, రాకేష్, నాగిళ్ల బాలయ్య, గుర్ల గణేష్, పామిడి రమేష్, బీ రాఘవేందర్ రెడ్డి, పామిడి నగేష్, ఇంకెపల్లి రవి, చింటూ, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరులో ఘనంగా కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలు







కేక్ కట్ చేసిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, పాల్గొన్న మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ లావణ్య దేవేందర్ యాదవ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 24

బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు 50వ జన్మదిన వేడుకలను కొత్తూరు పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలకు కేక్ తినిపిస్తూ శుభాకాంక్షలు తెలియజేసి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో కేటీఆర్ సమర్థవంతమైన నాయకత్వాన్ని ప్రదర్శిస్తూ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ముందుకు తీసుకెళు_న్నారని అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న బీఆర్ఎస్‌కు ప్రజల్లో రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందని పేర్కొన్నారు. పార్టీ శ్రేణులంతా ఐక్యంగా పనిచేసి కేటీఆర్ నాయకత్వాన్ని మరింత బలోపేతం చేయాలని, పార్టీ ఇచ్చే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని నాయకులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆయన దీర్ఘాయుష్షుతో ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేటీఆర్‌కు మద్దతుగా నినాదాలు చేశారు. వేడుకల సందర్భంగా ఆహ్లాదకర వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ, కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, మండల అధ్యక్షుడు మెండే కృష్ణ యాదవ్, తాజా మాజీ కౌన్సిలర్ మాదారం నరసింహా గౌడ్, కోస్గి శ్రీనివాస్, జె అనిత శ్రీనివాస్ గౌడ్, చింతగింది రాజేందర్ గౌడ్, సోమ్లా నాయక్, మాధవి గోపాల్ గౌడ్, ప్రసన్నలత యాదయ్య, గూడూరు మాజీ సర్పంచ్ బ్యాగరి సత్తయ్య, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ మధుసూదన్ రావు, మండల యువజన అధ్యక్షుడు కడల శ్రీశైలం, నందిగామ మండల యువజన అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, బి. రాజు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశాల భీమయ్య, టిఆర్ఎస్ పార్టీ నాయకుడు మొర జనార్దన్ రెడ్డి, గోవింద్ రెడ్డి, దేశాల జైపాల్, జోగు బాలరాజు, దయ్యాల శ్రీనివాస్, గుండు సురేష్, దన్నాడ జంగయ్య, లక్ష్మణ్ నాయక్, వనం బాలరాజు, సున్నాల గణేష్, శివకుమార్, కుమ్మరి వెంకటేష్, తాండ్ర శ్రీనివాస్ రెడ్డి, బండి కృష్ణ,

# చేగూరులో మొక్కలు నాటిన గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం



తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 24

మొక్కలే మానవ జీవనానికి ఆధారమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని చేగూరు గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం అన్నారు. శుక్రవారం నందిగామ మండలం చేగూరు గ్రామంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం మాట్లాడుతూ, పరిశ్రమల వల్ల పెరుగుతున్న జల, వాయు కాలుష్యంతో పర్యావరణం దెబ్బతింటోందని, దీంతో అనేక వ్యాధులు వస్తున్నాయని అన్నారు. స్వచ్ఛమైన వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పెంచాలని చేస్తున్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆవులమంద శివశంకర్, వార్డు సభ్యులు మంచనపల్లి భాస్కర్, గునుగుర్తి రాజశేఖర్, ఎండి ఖలీద్, పబ్బె ప్రవీణ్, మంగలి మహేష్, ఎర్రోళ్ల ప్రవీణ్, దోర కృష్ణ, పంచాయతీ కార్యదర్శి నవీన్, పంచాయతీ కారోబార్ జంగ భీమేష్, గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు మచ్చేందర్ గౌడ్ (చందు ) పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్



తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 24

షాద్ నగర్ పట్టణానికి చెందిన ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ పాలకొండ మచ్చేందర్ గౌడ్ ( చందు ) కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ శుక్రవారం పరామర్శించారు. పాలకొండ అనిల్ కుమార్ గౌడ్ చిన్న వయసులోనే మృతి చెందడం బాధాకరమని, సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్న అకస్మాత్తుగా మృతి చెందడం దురదృష్టకరమని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఉపాధి పొందడంతో పాటు ఇతరులకు ఉపాధి చూపే విధంగా ఎదిగిన అనిల్ కుమార్ అకాల మృతి అత్యంత బాధాకరమని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పమర్శించిన వారిలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నటరాజన్, నాయకులు రాయికల్ వెంకక్ రెడ్డి లు ఉన్నారు.

# యువమోర్చా అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన దొడ్డ పవన్ --

"ఫీజుల బకాయీ -- బీజేపీ లడాయి" పోస్టర్ ఆవిష్కరించిన బీజేపీ యువ మార్చు నేతలు

నిజాంపేట తెలుగు జ్యోతి ప్రతినిది జులై24

నిజాంపేట సర్కిల్ ప్రగతి నగర్ 276వ డివిజన్ భారతీయ జనతా పార్టీ యువమోర్చా అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన దొడ్డ పవన్ .ఈ సందర్భంగా మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు ఎస్. మల్లారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడంతో వారు శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి యువమోర్చా అధ్యక్షునిగా నియమించినందుకు నేను నిజాంపేట సర్కిల్లో బిజెపి పార్టీ అభివృద్ధి కోసం పార్టీ సిద్ధాంతాలు, విధి విధానాలకు కట్టుబడి, పార్టీ బలోపేతంతో పాటు యువమోర్చాను మరింత శక్తివంతంగా తీర్చిదిద్దేందుకు ప్రజాసేవనే ధ్యేయంగా శక్తివంచన లేకుండా బాధ్యతాయుతంగా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. అనంతరం ప్రగతి నగర్ 276వ డివిజన్ అధ్యక్షులు నరేంద్ర చౌదరి కి దొడ్డ పవన్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రగతి నగర్ 276వ డివిజన్ పరిధిలో భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో "ఫీజుల బకాయీ -- బీజేపీ లడాయి" పోస్టర్ ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం దొడ్డ పవన్ ఆధ్వర్యంలో, బీజేపీ ప్రగతి నగర్ 276వ డివిజన్ అధ్యక్షులు నరేంద్ర చౌదరి నాయకత్వంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం ఆడటం తగదని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర టీచర్స్ సెల్ కో-కన్వీనర్ సుమన్ రావు, జనరల్ సెక్రటరీ మదన్ గౌడ్, కార్యదర్శి శ్రీమతి లక్ష్మి, బీజేవైఎం జనరల్ సెక్రటరీలు రామరాజు, వెంకట సాయి, బీజేవైఎం ఉపాధ్యక్షులు వంశీ కిషోర్, మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీమతి మోక్షశ్రీ, ఓబీసీ మోర్చా నాయకులు శంకర్రావు, లీగల్ సెల్ అధ్యక్షులు చంద్రశేఖర్‌తో పాటు సీనియర్ నాయకులు శనిగరం వెంకటయ్య, ఆనందబ్రహ్మ, మహిళా మోర్చా నాయకులు గాజుల సుజాత, లావణ్య,దుర్గ భవాని మరియు పార్టీకి చెందిన వివిధ మోర్చాలు, సెల్‌ల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో 'మెగా ఆత్మీయ సమావేశం





ఆంధ్రప్రదేశ్ మార్క్ ఫెడ్ డైరెక్టర్ "ఆనెపు రామకృష్ణ నాయుడు

తెలు గు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:

బూర్జలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో 'మెగా ఆత్మీయ సమావేశం' (గ్రావీ) నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ మార్క్ ఫెడ్ డైరెక్టర్ "ఆనెపు రామకృష్ణ నాయుడు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూవిద్యార్థుల విద్యాభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎంతో కీలకమని అన్నారు. తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేసినప్పుడే విద్యార్థులలో మెరుగైన విద్యా ఫలితాలతో పాటు సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో ముఖ్యమని, పాఠశాల-అధ్యాపక వర్గాలతో సమన్వయం ఉంటేనే విద్యా ప్రమాణాలు పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లల చదువు పై దృష్టి పెట్టాల్సిన అవశ్యకతను తెలియజేశారు. నాణ్యమైన విద్యను అందించడం , విద్యా పరంగా తలిదండ్రులు కూడా బాధ్యతాయుతంగా ఉండి విలువలతో కూడిన విద్యా ప్రమాణాలు పెంచుటకు ఈ మెగా పేరెంట్స్ మీటింగ్ పెట్టడం వెనుక ముఖ్య ఉద్దేశ్యం అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న నాణ్యమైన పాఠ్యపుస్తకాలు, దుస్తులు, వసతి సదుపాయాలు,విద్యా సంస్థల్లో తీసుకుంటున్న పారదర్శక చర్యలు,డిజిటల్ లెర్నింగ్, ఇంగ్లీష్ మీడియం విద్యను బలోపేతం చేసే చర్యలు,పాఠశాల భవనాల అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన మౌలిక వసతుల కార్యక్రమాలు వంటి అంశాలపై తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహశీల్దార్ పద్మావతి, మార్కెఫెడ్ డైరెక్టర్ రామకృష్ణ, స్థానిక టీడీపీ నాయకులు వెంకటేశ్, ఎంపీటీసీ పోలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గుప్తా నవరాత్రి ఉత్సవాలు...





మూడు వేల మందికి అన్న ప్రసాదం..

తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం

ఆమదాలవలస ఉసనిపేట లో గల వేచేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ దుర్గా మల్లేశ్వర ఆలయ ప్రాంగణం లో దీపాల శ్రీను గురు భవాని ఆధ్వర్యంలో శ్రీ గుప్తా నవరాత్రి ఉత్సవాలు గత తొమ్మిది రోజులుగా అంగరంగ వైభవంగా ఒత్తులు దర్శనం చేసుకుంటూ కన్నుల పండగ ఎంతో ఆనందంతో తమ కోర్కెలు తీర్చుమని దుర్గా మల్లేశ్వర స్వామిని వేడుకుంటూ పండగ వాతావరణం జరుపుకొని ఈరోజు అనగా శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల నుండి మహా అన్న ప్రసన్న. సుమారు మూడు వేల మందికి అన్న ప్రసాదం జరుపబడింది. కార్యక్రమం ఆలయ ప్రాంగణంలో జరగబడింది ఈ కార్యక్రమంలో పోకల ఎర్రం నాయుడు,లక్ష్మి ,మణి,సురేష్,రాజేష్, మల్లేశ్వర రావు, దుర్గా,శ్రీను,ప్రసాద్, మణి,సాయి,తారక్ గ్రామ పూలజనులు పాల్గొన్నారు

# పెట్టుబడి పేరుతో మోసం.. జీబీఎక్స్ టెక్నోకార్ట్ ఎల్ఎల్‌పీ సీఈఓపై కేసు నమోదు

అధిక లాభాల పేరుతో పెట్టుబడిదారులను నమ్మించి మోసం చేశాడని ఆరోపణలు

బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన మాదాపూర్ పోలీసులు

తెలుజ్యోతి , మాదాపూర్ జులై 24:



పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయని నమ్మించి మోసం చేసినట్లు జీబీఎక్స్ టెక్నోకార్ట్ ఎల్ఎల్‌పీ సీఈఓ చిక్కాల రాజా రామ్ మోహన్ రావుపై మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. జూబ్లీహిల్స్‌కు చెందిన శ్రీకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. జీబీఎక్స్ టెక్నోకార్ట్ ఎల్ఎల్‌పీ సంస్థలో పెట్టుబడి పెడితే నెలకు 3 శాతం లాభం వస్తుందని, మూడు నెలల్లో అసలు మొత్తాన్ని తిరిగి చెల్లిస్తామని నమ్మించినట్లు బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు. అలాగే యూఎస్‌డీటీ (టెథర్) క్రిప్టో ట్రేడింగ్ ద్వారా భారీ లాభాలు వస్తాయని చెప్పి పెట్టుబడి పెట్టేలా ప్రేరేపించినట్లు తెలిపాడు. ఇందుకోసం బ్యాంకులో బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టి రూ.8 లక్షలు పెట్టుబడిగా ఇచ్చినట్లు వెల్లడించాడు. మొదట సుమారు 45 రోజుల పాటు రోజుకు రూ.2,280 చెల్లించిన నిందితుడు, అనంతరం చెల్లింపులు నిలిపివేసినట్లు బాధితుడు ఆరోపించాడు. డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరగా మరికొంత సమయం కావాలని చెప్పడమే కాకుండా, మరింత మందిని కూడా పెట్టుబడులు పెట్టేలా ఒత్తిడి చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఇదే తరహాలో గతంలో కూడా పలువురిని మోసం చేసినట్లు, ఎస్.ఆర్.నగర్ పోలీస్ స్టేషన్‌లో ఇప్పటికే కేసు నమోదై ఉన్నట్లు తెలిసిందని బాధితుడు వాపోయాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న మాదాపూర్ పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# సీఎంఆర్‌లో డిస్కౌంట్లు భళా..!

ఆడి-శ్రావణం క్రేజీ కేజీ సేల్, కాంబో ఆఫర్స్ ఎన్నో..

అన్ని వర్గాలకు అందుబాటు ధరలలో వస్త్రాలు

రామచంద్రాపురం, జూలై 24 : వినియోగదారుల కోసం సీఎంఆర్ షాపింగ్ మాల్ క్రేజీ కేజీ సేల్స్, కాంబో ఆఫర్స్‌ని తీసుకొచ్చింది. ఆడి-శ్రావణం ప్రత్యేకంగా అతిపెద్ద డిస్కౌంట్ సేల్స్‌ను ప్రారంభించడం జరిగిందని షాపింగ్ మాల్ ఎండీ వెంకటరమణ, క్లస్టర్ మేనేజర్ దయానంద్ తెలిపారు. సీఎంఆర్‌లో అన్ని వర్గాలవారు మెచ్చే వస్త్రాలు అందుబాటులో ఉంటాయన్నారు. పిల్లలు, పెద్దలకు కావాల్సిన బట్టలు సరసమైన ధరలకే లభిస్తాయని వివరించారు. పండుగలు, వివాహాది శుభకార్యాలన్నింటికీ కుటుంబ సమేతంగా విచ్చేసి షాపింగ్ చేసుకోవచ్చని వెల్లడించారు. లేటెస్ట్ ట్రెండ్, కస్టమర్ల అభిరుచి మేరకు నూతన డిజైన్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. పట్టు, ఫ్యాన్సీ, స్పెషల్ ఫ్యాన్సీ చీరలతోపాటు చుడిదార్ డ్రెసెస్, మెటీరియల్స్, మెన్స్‌వేర్, ఉమెన్స్‌వేర్, గర్ల్స్‌వేర్, బాయ్స్‌వేర్‌లో సరికొత్త ఆఫర్స్ ఉన్నాయని పేర్కొన్నారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

# కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా..








**అనాథాశ్రమంలో సేవా కార్యక్రమాలతో ఆకట్టుకున్న బీఆర్ఎస్ యువ నాయకుడు తుమ్మల రుశ్వంత్ రెడ్డి**

అమీన్‌పూర్, జూలై 24: తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నె ప్రసాద్

మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను అమీన్‌పూర్ డివిజన్‌లో బీఆర్ఎస్ యువ నాయకుడు తుమ్మల రుశ్వంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అమీన్‌పూర్ పరిధిలోని మహిమ మినిస్ట్రీస్ అనాథాశ్రమంలో జరిగిన ఈ కార్యక్రమం సేవా భావం, సామాజిక బాధ్యతకు ప్రతీకగా నిలిచింది. ఈ సందర్భంగా అనాథాశ్రమంలోని చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చిన్నారులతో ఆత్మీయంగా మమేకమై వారి యోగక్షేమాలు తెలుసుకుని, వారికి మిఠాయిలు పంపిణీ చేశారు. సమాజంలో వెనుకబడిన వర్గాలకు అండగా నిలవాలనే కేటీఆర్ ఆలోచనలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి స్థానిక బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు, యువ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కేటీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు "ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే నాయకుడు కేటీఆర్" అంటూ ఆయన నాయకత్వాన్ని కొనియాడారు. తెలంగాణ అభివృద్ధిలో కేటీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.

ప్రత్యేక ఆకర్షణగా అమీన్‌పూర్‌కు చెందిన ప్రముఖ సామాజిక సేవకుడు తుమ్మలపాడు రంగారెడ్డి గారి కుమారుడు తుమ్మల రుశ్వంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కేక్ కటింగ్ కార్యక్రమం నిలిచింది. యువతను సమాజ సేవ వైపు నడిపిస్తూ, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న రుశ్వంత్ రెడ్డి నిర్వహించిన ఈ వేడుకలకు స్థానిక ప్రజలు, పార్టీ శ్రేణుల నుంచి విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు యువకులు ఆయన సేవా దృక్పథాన్ని అభినందించారు. ఈ సందర్భంగా తుమ్మల రుశ్వంత్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రజల సంక్షేమం, తెలంగాణ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న కేటీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త బాధ్యత. ఆయన చూపిన మార్గంలో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుమ్మల దేవేందర్ రెడ్డి, ఆర్కల నిఖిల్ రెడ్డి, జయసూర్య, మహేష్, బోయిని సందీప్, బశెట్టి నాని, కొల్లూరి హేమంత్ తదితర బీఆర్ఎస్ నాయకులు, యువ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కేటీఆర్ జన్మదినాన్ని కేవలం వేడుకగా కాకుండా సేవా కార్యక్రమాలతో నిర్వహించడం ద్వారా బీఆర్ఎస్ యువ నాయకులు సమాజానికి సానుకూల సందేశాన్ని అందించారని స్థానికులు అభిప్రాయపడ్డారు. అమీన్‌పూర్‌లో జరిగిన ఈ వేడుకలు పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపడంతో పాటు స్థానికంగా విశేష చర్చనీయాంశంగా మారాయి

# నందిగామలో ఘనంగా కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలు..







**పాల్గొన్న మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్**

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూలై 24

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ 50వ జన్మదినాన్ని పురస్కరించుకుని నందిగామ మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షురాలు నోముల పద్మారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ యువనేత, మాజీ ఎంపీపీ వై. రవీందర్ యాదవ్, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్ హాజరయ్యారు. కేటీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు తినిపిస్తూ జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధిలో కేటీఆర్ పాత్ర ఎంతో కీలకమైందని పేర్కొన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి, సమాచార సాంకేతిక రంగ విస్తరణ, పట్టణాభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో కేటీఆర్ విశేష కృషి చేశారని కొనియాడారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న నాయకుడిగా కేటీఆర్ నిలిచారని అన్నారు. ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షుతో మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల సందర్భంగా పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై కేటీఆర్‌కు మద్దతుగా నినాదాలు చేశారు. నాయకులు ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమంలో అంతిరెడ్డి గూడ గ్రామ సర్పంచ్ గడ్డాల మంజుల యాదగిరి, బండోనిగూడ సర్పంచ్ జెట్ట కుమార్ కురుమ, మేకగూడ సర్పంచ్ రాజు నాయక్, మొత్కుల గూడ గ్రామ సర్పంచ్ జెట్ట లావణ్య రమేష్, నందిగామ మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, చేగూర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విఠల్, నర్సప్పగూడ సర్పంచ్ రాజేశ్వరి శ్రీనివాస్, మాజీ శ్రావణ్ పట్వారి, మాజీ సర్పంచ్ గోవింద్ అశోక్, ఈర్లపల్లి మాజీ ఎంపీటీసీ కట్న శ్రీశైలం, మాజీ ఎంపిటిసి సురేష్, బిఆర్ఎస్ యువజన మండల అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, చేగూర్ టిఆర్ఎస్ పార్టీ నాయకుడు పబ్బే శేఖర్, ఆర్ కె కుమార్, జంగారి రాములు, ఎర్రోళ్ల నరసింహ, టి రవి, పరశురాం నాయక్, విజయేందర్ రెడ్డి, మోహన్ నాయక్, లింగం శ్రీశైలం అభిలాష్ గౌడ్ పవన్ గౌడ్ విజయ్ గౌడ్ ప్రేమ్ గౌడ్ శ్రీహరి, బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా టూర్‌పై రసవత్తర చర్చ

**హైదరాబాద్ :** కేంద్ర మంత్రి బీజేపీకి అన్ని విధాలుగా మార్గదర్శకుడు అయిన అగ్ర నేత అమిత్ షా తాజాగా చేపట్టబోతున్న తెలంగాణా పర్యటన రాజాకీయ వర్గాలలో ఆసక్తిని పెంచుతోంది. ఈ ఆదివారం అంటే 26వ తేదీన అమిత్ షా తెలనగణా పర్యటన పెట్టుకున్నారు. ఈ బీజేపీ అగ్రనేత పర్యటనలో భాగంగా ఒక బీఆర్ఎస్ నాయకుడి కళాశాలను సందర్శించడమే ఇపుడు హాట్ పొలిటికల్ టాపిక్ అయింది. దీంతో అనేక రకాలుగా రాజకీయ ఊహాగానాలకు ఈ పరిణామం తెర లేపింది అని అంటున్నారు. బీఆర్ఎస్ బీజేపీ రెండూ ఒక్కటే అని కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలకు బలం చేకూర్చేలా అమిత్ షా తాజా టూర్ ఉండబోతోందా అని కూడా ఆలోచిస్తున్నారు ఇదిలా ఉంటే బీఆర్ఎస్ కి చెందిన కీలక నేత బోయినపల్లి శ్రీనివాసరావుకు ప్రతిమ మెడికల్ కాలేజీ ఉంది. ఈ కాలేజీకి రజతోత్సవ వేడుకలు జరుగుతున్న నేపథ్యంలో అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని తెలుస్తోంది. ఇక అమిత్ షా పర్యటన చూస్తే కేవలం కాలేజ్ ఉత్సవాలకే హైదరాబాద్ వచ్చి మళ్ళీ అటునుంచి అటే ఢిల్లీకి వెళ్ళిపోతున్నారని అంటున్నారు. పైగా అదే కాలేజీలో అమిత్ షా మధ్యాహ్న భోజనం చేస్తారని అంటున్నారు. ఒక విధంగా అమిత్ షా వస్తున్నది బీఆర్ఎస్ నేత కార్యక్రమం వారి ఆతిధ్యం స్వీకరించడానికే కావడంతో తెలంగాణా రాజకీయాలు దీని మీదనే హీటెక్కిపోతున్నాయి. ఇంతకీ ఈ బోయినపల్లి శ్రీనివాసరావు ఎవరు అంటే బీఆర్ఎస్ ఎంపీ బి. వినోద్ కుమార్ కి సోదరుడు అని చెబుతున్నారు అని చెబుతున్నారు. వినోద్ కుమార్ బీఆర్ఎస్ లో అతి ముఖ్య నేత. గతంలో ఎంపీగా పనిచేసిన నాయకుడు. దాంతో పాటు కేసీఅర్ కి సన్నిహిత నేత కావడ మరో విశేషం. మరి అంతటి నేత కుటుంబం నిర్వహించే వైద్య కళాశాల వేడుకకు అమిత్ షా వంటి బీజేపీ ఉద్దండుడు వస్తున్నారు అంటే రాజకీయ సమీకరణలు మలుపు తిప్పే సంఘటనగానే చూస్తున్నారు. ఇక బీజేపీ బీఆర్ఎస్ కలవవు అని ఎన్ని చెప్పినా తెలంగాణా రాజకీయం చూస్తే అది అనివార్యం అనిపిస్తుంది అని రాజకీయ విశ్లేషణలు ఉన్నాయి. కాంగ్రెస్ అధికారంలో ఉంది. విపక్షాలు రెండుగా చీలి 2028లో పోటీకి దిగితే కచ్చితంగా యాంటీ ఇంకెంబెన్సీ ఎంత ఉన్నా ఓట్లు అన్నీ అటూ ఇటుగా చీలిపోతాయి. అపుడు కాంగ్రెస్ కే లాభం అని అంటున్నారు. ఈ విషయం రాజకీయంగా ఢక్కామెక్కీలు తిన్న బీజేపీకి బీఆర్ఎస్ కి తెలియనిది కాదు కదా అని అంటున్నారు. మరో వైపు చూస్తే బీఆర్ ఎస్ కి ఈసారి ఎన్నికలు చావో రేవో అన్నట్లుగానే ఉంటాయని అంటున్నారు. రెండోసారి వరుసగా ఓటమి పాలు అయితే కనుక బీఆర్ఎస్ ఎన్నడూ లేనంతగా రాజకీయ సంక్షోభంలో పడుతుంది అని అంటున్నారు. అది బీఆర్ఎస్ సమస్య అయితే బీజేపీకి చూస్తే కాంగ్రెస్ ఎక్కడా ఎదగకూడదు అన్నదే గట్టి సంకల్పం అని గుర్తు చేస్తున్నారు. కాంగ్రెస్ కనుక రాష్ట్రాలలో బలపడి ఎక్కువగా ఎంపీ సీట్లు సాధిస్తే అది జాతీయ స్థాయిలో బీజేపీ అధికారానికి ముప్పు అని అంటున్నారు. అందుకే తాము నేరుగా కట్టడి చేయాల్సిన చోట కట్టడి చేస్తూ లేని చోట్ల మాత్రం మిత్రులను వెతుక్కుని మరీ కాంగ్రెస్ కి బ్రేకులు వేసే వ్యూహాలు బీజేపీ అమలు చేస్తోంది. ఈ విధంగా రాజకీయ విశ్లేషణలు చూసినపుడు బీఆర్ ఎస్ బీజేపీ కలసి పోటీ చేయబోవని అనుకోవడానికి వీలు లేదని అంటున్నారు. అయితే రాజకీయాల్లో వ్యూహాలు అన్నీ సమయానుకూలంగా బయటకు వస్తాయని అంటున్నారు. మరో వైపు చూస్తే బీజేపీ మీద నేరుగా విమర్శలు చేయడాన్ని బీఆర్ఎస్ తగ్గించిందని కూడా విశ్లేషకులు చెబుతున్నారు. మొత్తం మీద అయితే తెలంగాణాలో అమిత్ షా టూర్ ఆసక్తిని పెంచేస్తోంది.

## సిహెచ్ కోనాపూర్ లో 6 లక్షల రూపాయలతో సిసి రోడ్లపనుల శంకుస్థాపన ప్రారంభోత్సవం .



సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ 6, లక్షల( ఎన్ ఆర్ జి ఎస్ )నిధులు మంజూరు చేశారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ మహేశ్వరి
కొమురయ్య యాదవ్, మాజీ సర్పంచ్, పి గోవర్ధన్ రెడ్డి .

తెలుగు జ్యోతి దినపత్రిక 24 జులై సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.

సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలం సిహెచ్ కోనాపూర్ లో 6, లక్షల ఎన్ఆర్ జిఎస్ నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్. ఈరోజు గ్రామ సర్పంచ్ మహేశ్వరి కొమురయ్య యాదవ్ తో కలిసి గోవర్ధన్ రెడ్డి రోడ్డు పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శాంతయ్య, పంచాయతీ సభ్యులు, గ్రామ పెద్దలు, రవి, చంద్రయ్య, శీను, యువకులు తదితరులు పాల్గొని సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. దళిత కాలనీలో ఈ రోడ్డు పనులు నిర్వహిస్తున్నారు. పి గోవర్ధన్ రెడ్డి మాజీ సర్పంచ్ వారు మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ నిధులు మంజూరు చేసినందుకు సిఎస్ కోనాపూర్ గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో కూడా బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మా గ్రామంలో చేపట్టిన మన్నారు. సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ను మా గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయమని అడగగానే ,6 లక్షల నిధులు( ఎన్ ఆర్ జి ఎస్) ఫండ్ ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామ అభివృద్ధికి తోడ్పడతామన్నారు. రాబోవు రోజుల్లో వచ్చేది బి ఆర్ ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందన్నారు. వచ్చిన తర్వాత మరిన్ని నిధులు తెచ్చి గ్రామాభివృద్ధికి పాటుపడతామన్నారు.

## కేటి రామారావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాణిక్య ప్రభు, జాన్సన్ నాయక్, సుశీల్ కుమార్.

హోదాల మారిన స్నేహం మారదు బాల్య స్నేహితుడు ఎప్పటికీ ప్రత్యేకమే జన్మదిన శుభాకాంక్షలు మాజీ మంత్రి కేటీఆర్ కు తెలియజేశారు.
మారేపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యులు మాణిక్య ప్రభు, సుశీల్ కుమార్, జాన్సన్ .

తెలుగు జ్యోతి దినపత్రిక 24 జులై సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.



బాల్య స్నేహాలు కాలేజీ జ్ఞాపకాలు జీవితంలో ఎన్నటికీ చెరిగిపోని మధురానుభూతులు. కాలం మారిన, బాధితులు పెరిగిన, హోదాలు మారిన నిజమైన స్నేహం మాత్రం మారదు. తెలంగాణ రాష్ట్ర బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు, కేటీ రామారావు జన్మదిన సందర్భంగా 24, 7. జూలై 2026న తన స్నేహితులైన మారేపల్లి గ్రామానికి ప్రభువు మరియు వారి స్నేహితులు కేటీ రామారావును కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఒకప్పుడు కలిసి చదువుకున్న క్లాస్ రూమ్ లు, పంచుకున్న నవ్వులు, కష్టసుఖాల్లో తోడుగా నిలిచిన స్నేహితులు, జీవిత ప్రయాణానికి బలమైన పునాది. నిజమైన స్నేహమంటే అవసరంలో అండగా నిలవడం, విజయాన్ని హృదయపూర్వకంగా అభినందించడం, కష్టకాలంలో ధైర్యం చెప్పడం అలాంటి బాల్య కాలేజ్ స్నేహితులు జీవితంలో ఎప్పటికీ ప్రత్యేకమే. ఈ ప్రత్యేక సందర్భంగా కేటీఆర్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు, ఆయురారోగ్యాలు, ఆనందం, విజయాలు, దీర్ఘాయుష్షు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ పాత స్నేహితుల బంధాలు మరింత బలపడాలని ఆకాంక్షిస్తున్నామని తెలియజేశారు. సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి నియోజకవర్గం కు చెందిన వి మాణిక్య ప్రభు మారేపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యులు, మరియు జాన్సన్ నాయక్, సుశీల్ కుమార్ లు కేటీ రామారావును కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## పుష్ప బ్రిడ్జిగా స్పెషల్ ఎట్రాక్షన్

**విశాఖపట్టణం :** సోషల్ మీడియా.. అదో నిరంతర ప్రవాహం. వింతల నుంచి విశేషాల వరకూ.. యుద్ధాల నుంచి సినిమాల వరకూ.. నిత్యం ఎన్నో పోస్టులు, వేలకొద్దీ వీడియోలు.. ఇక ఇందులో ప్రకృతి గురించి, ప్రకృతి అందాల గురించి ఎన్నో విశేషాలను షేర్ చేస్తుంటారు. అలా షేర్ చేసిన ఓ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. చూడగానే వావ్ ఎక్కడిదీ స్పాట్ అని అనకుండా ఉండలేం.. దాని గురించి ఆరా తీసిన తర్వాత ఓసారైనా వెళ్లొద్దామని మనసు లాగడం ఖాయం. అలాంటిదే ఇప్పుడు చెప్పుకోబోయే బ్రిడ్జ్.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలంలోని మోతుగూడెంలో ఉంది ఈ వంతెన. మోతుగూడె ఫోర్‌బే డ్యామ్ బ్రిడ్జ్ అని పిలుస్తారు. లోయర్ సీలేరు హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ ప్రాజెక్టులో భాగంగా మోతుగూడెం ఫోర్‌బే డ్యామ్ నిర్మించారు. చుట్టూ దట్టమైన అడవులు, కొండలు.. పచ్చదనం పరుచుకున్న వాతావరణం మధ్య ఉన్న ఈ డ్యామ్.. ప్రకృతి ప్రియులను, పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోంది. ఈ ప్రకృతి అందాలను చూసి సినిమా డైరెక్టర్లు కూడా ఇక్కడ షూటింగ్‌లు జరుపుతుంటారు. ఇక పుష్ప సినిమా షూటింగ్ తర్వాత.. మోతుగూడెం ఫోర్ బే డ్యామ్ బ్రిడ్జ్ కాస్తా..పుష్ప బ్రిడ్జ్‌గా పేరు తెచ్చుకుంది. పుష్ప సినిమాలోని కొన్ని సీన్లను ఇక్కడ చిత్రీకరించడంతో.. సినిమాతో పాటుగా ఈ ప్రాంతం కూడా బాగా పాపులర్ అయ్యింది. అప్పటి నుంచి ఇక్కడికి వచ్చే పర్యాటకుల సంఖ్య మరింత పెరిగింది. చుట్టూ లక్కవరం అటవీ ప్రాంతం, పచ్చని కొండల మధ్య సాగే మార్గం.. ఇక్కడ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలుస్తున్నాయి. ఇక కరెంట్ ఉత్పత్తి తర్వాత డొంకరాయి డ్యామ్ నుంచి పవర్ కెనాల్ ద్వారా నీరు ఈ డ్యామ్‌లోకి చేరుతుంది. ఆ సమయంలో ఈ డ్యామ్ మరింత అందాన్ని సంతరించుకుంటుంది. ఇక ఈ ఫోర్ బే డ్యామ్‌కు కొద్ది దూరంలో పొల్లూరు వాటర్ ఫాల్స్ ఉన్నాయి. దీంతో ఈ రెండింటినీ కలిపి చూసేందుకు ఎక్కువమంది పర్యాటకులు వస్తుంటారు. అయితే నీటిని విడుదల చేసిన సమయంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# సంగారెడ్డి లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు.

**సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, సంబరాలు.**

**తెలుగు జ్యోతి దినపత్రిక 24 జులై సంగారెడ్డి ప్రతినిధి.**

సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆదేశాల మేరకు భారత రాష్ట్ర సమితి బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కేటీఆర్ జన్మదిన వేడుకలను సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ నాయకులు ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాజీ సిడిసి చైర్మన్ కాసాలా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేసీఆర్ నాయకత్వం, కేటీఆర్ కృషి చిరస్మరణీయమని అన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇప్పటికే కేసీఆర్ సేవలు అవసరమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. ప్రజలు హామీల అమలు కోరితే అసత్య ఆరోపణలు చేస్తూ డైవర్స్ పాలిటిక్స్ కు పాల్పడుతుందని మండిపడ్డారు. కేటీఆర్, హరీష్ రావు రాష్ట్ర ప్రజల సమస్యలపై నిరంతరము ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రజా గొంతుకగా నిలుస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని తెలియజేశారు, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన బి ఆర్ ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. చింతా సాయినాథ్ బి ఆర్ ఎస్ యువ నాయకులు మాట్లాడుతూ సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలకు కేటీఆర్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ దశా దిశను మార్చిన కేసీఆర్ నాయకత్వంలో కేటీఆర్ కీలకపాత్ర పోషించారాణి, ముఖ్యంగా మున్సిపల్ శాఖ మంత్రిగా రాష్ట్రంలోని పట్టణాల సమగ్ర అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. యువతకు స్ఫూర్తిగా నిలుస్తూ, అభివృద్ధి, పరిపాలనలో తనదైన ముద్ర వేసిన నాయకుడు కేటీఆర్ అని అన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కేటీఆర్ నాయకత్వంలో తెలంగాణ మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తూ నినాదాలు చేశారు. పార్టీ శ్రేణులు ఉత్సాహంగా జన్మదిన వేడుకల్లో పాల్గొని కేటీఆర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సి డి సి చైర్మన్ విజయేందర్ రెడ్డి, డీ ,ప్రేమానందం రాష్ట్ర నాయకులు, డాక్టర్ శ్రీహరి, చింతా గోపాల్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, కొండల్ రెడ్డి మాజీ జెడ్పిటిసి సభ్యులు, నాగరాజుగౌడ్ బి ఆర్ ఎస్ నాయకులు, రామప్ప మాజీ కౌన్సిలర్, మల్ల గౌడ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు చక్రపాణి, మధుసూదన్ రెడ్డి, ఎం విట్టల్ కొండాపూర్ మండల పార్టీ అధ్యక్షులు , పెద్ద గొల్ల అంజనేయులు





సదాశివపేట మండల పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్లు లాడే మల్లేశం, పొన్న రాజేందర్ రెడ్డి, నవీన్, దశరథ్ రెడ్డి, జాఫర్, సురేష్, నాయకులు కే శ్రీధర్ రెడ్డి కొండాపూర్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు, లాడే బాలు, విష్ణువర్ధన్, ఆంజనేయులు, వెంకటేష్ గౌడ్, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, సంగారెడ్డి నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఢిల్లీలో రెండో రోజు కేంద్ర మంత్రులను కలిసిన బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యేలు మాణిక్ రావు, చింతా ప్రభాకర్.

**సంగారెడ్డి, జహీరాబాద్ సమగ్ర అభివృద్ధి కోసం వినతులు.**

**తెలుగు జ్యోతి పత్రిక 24 జులై సంగారెడ్డి ప్రతినిధి.**

సంగారెడ్డి ,జహీరాబాద్ నియోజకవర్గాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని కోరుతూ బి.ఆర్.ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత వృద్ధి రాజు రవిచంద్ర నేతృత్వంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్రావు శుక్రవారం న్యూఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులు కలిశారు. పార్లమెంట్ ప్రాంగణంలోని వారి చాంబర్లలో కేంద్ర మంత్రులు నితిన్ గడ్గరి, గజేంద్ర సింగ్ షేకావత్, భూపేంద్ర యాదవులను వేరువేరుగా కలిసి తమ ప్రాంత అభివృద్ధి ప్రాజెక్టుపై వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లిన ప్రధాన అంశాలు. జాతీయ రహదారి 65 పై సంగారెడ్డి నియోజకవర్గ పరిధిలోని నిజాంపూర్ ఎక్స్ రోడ్, ఆరూర్ గ్రామ కంజర్ల వద్ద వెంటనే ఫ్లై ఓవర్లు, గ్రేట్ సపరేటర్లు, నిర్మించాలని కేంద్ర రోడ్డు రవాణా జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్గరి నీ కోరారు.సంగారెడ్డి నియోజకవర్గంలోని కొండాపూర్ పురావస్తు మ్యూజియంను ఆధునికరించి జాతీయస్థాయి వారసత్వ పర్యటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్ కు మరో ప్రత్యేక వినతి పత్రాన్ని సమర్పించారు. సంగారెడ్డి, మెదక్ జిల్లాలకు, సాగు, త్రాగునీరు అందించే అత్యంత కీలకమైన మంజీరా డ్యామ్ ను కేంద్ర ప్రభుత్వ (అమృత్ దరోహర్) పథకం కింద జాతీయస్థాయి ఎకో టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేయాలని కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ ను కోరారు.




**సంగారెడ్డి మండలంలోని కల్పగూర్,**
, సదాశివపేట మండలంలోని, నంది కంది గ్రామాల్లో ఉన్న ప్రాచీన పురావస్తు దేవాలయాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని కేంద్ర సాంస్కృతిక పర్యాటకా శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్ ను కోరారు. కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ ,భాస్కర్ ఉన్నారు.

# కొండాపూర్ మండలం, సిహెచ్ కోనాపూర్ లో కేటీఆర్ జన్మదిన వేడుకలు.






**కేటీఆర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ సి డి సి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, చింతా సాయినాథ్.**

**తెలుగు జ్యోతి దినపత్రిక 24 జులై సంగారెడ్డి ప్రతినిధి.**

సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలోని సిహెచ్ కోనాపూర్ లో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో కే టి రామారావు బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు వారి జన్మదినం పురస్కరించుకొని కొండాపూర్ మండలం బి ఆర్ ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ,ఎం విటల్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాసాల బుచ్చిరెడ్డి మాజీ సి డి సి చైర్మన్, చింత సాయినాథ్ బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు,ఎం విటల్ మండల పార్టీ అధ్యక్షులు, డీ ప్రేమానందం రాష్ట్ర నాయకులు, పి గోవర్ధన్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి, కే శ్రీధర్ రెడ్డి మండల మాజీ పార్టీ అధ్యక్షులు, ఎన్ నాగరాజు గౌడ్ మాజీ కౌన్సిలర్, లక్ష్మారెడ్డి బి ఆర్ ఎస్ నాయకులు, సిరిగిరి కృష్ణమూర్తి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు, జయ రాములు యాదవ్ పిఎసిఎస్ మాజీ డైరెక్టర్, బి ఆర్ ఎస్ నాయకులు జగదీష్ , పి ప్రకాష్, మహేష్, నరేందర్, శాంతయ్య, డి కృష్ణ, సాయి రెడ్డి, సర్పంచులు, మాజీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, బి ఆర్ ఎస్ కొండాపూర్ మండలం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## జంతర్ మంతర్‌లో అంటువ్యాధుల ముప్పు



దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జులై 20న జరిగిన ఘర్షణల్లో పాల్గొన్న వారిని గుర్తించేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. ఆ హింసాకాండ ముందస్తు ప్రణాళికతో జరిగిందా లేక ఆకస్మికంగా చెలరేగిందా అని నిర్ధారించడానికి దిల్లీ పోలీసులు వేలాది వీడియోలు, సోషల్ మీడియా ప్రసారాలు, మొబైల్ ఫోన్ రికార్డులను పరిశీలిస్తున్నారని శుక్రవారం వర్గాలు తెలిపాయి. పోలీసు సిబ్బందిపై దాడి చేస్తూ, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన వారిని గుర్తించడానికి మొబైల్ ఫోన్ రికార్డింగ్‌లు, సీసీటీవీ ఫుటేజ్, లైవ్‌స్ట్రీమ్‌లు, సోషల్ మీడియా కంటెంట్‌ను విశ్లేషిస్తున్నారని వర్గాలు పేర్కొన్నాయి. అలాగే, నిరసనల సమయంలో సోషల్ మీడియాలో లైవ్‌లోకి వెళ్లిన వ్యక్తులను కూడా దర్యాప్తు అధికారులు గుర్తిస్తున్నారని ఓ అధికారి తెలిపారు. ఆ ప్రసారాల ద్వారా హింసలో పాల్గొన్న వ్యక్తుల ఉనికిని కనిపెట్టవచ్చని భావిస్తున్నారు. పోలీసు బారికేడ్లను ఛేదించడానికి ప్రయత్నించే ముందు నిరసనకారులు సమన్వయం చేసుకున్నారా లేదా అని నిర్ధారించడానికి, దర్యాప్తు అధికారులు పలువురు అనుమానితుల కాల్ రికార్డ్స్, మొబైల్ టవర్ లొకేషన్లు, కమ్యూనికేషన్ విశ్లేషిస్తున్నారు. ఘర్షణలకు ముందు, తర్వాత సమయంలో అనుమానితుల కదలికలను పోలీసులు గుర్తించనున్నారు. హింసాకాండ జరిగిన సమయంలో పలు ప్రదేశాల్లో ఉన్న మొబైల్ నంబర్లను గుర్తించడానికి, పార్లమెంట్ స్ట్రీట్, జంతర్ మంతర్ దాని పరిసర ప్రాంతాల నుంచి టవర్ డంప్ విశ్లేషణ కూడా జరుగుతున్నట్లు వర్గాలు తెలిపాయి.

**స్పెషల్ క్రైమ్ బ్రాంచ్?**

ఇక, జులై 20న జరిగిన ఘర్షణలపై దర్యాప్తు చేసేందుకు దిల్లీ పోలీసులు స్పెషల్ సెల్?, క్రైమ్ బ్రాంచ్‌ను ఏర్పాటు చేశారు. ఇప్పటికే ఈ నిరసనల్లో తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న 480కి పైగా పాకిస్థాన్ ఆధారిత సోషల్ మీడియా ఖాతాలను గుర్తించినట్లు నగర పోలీసులు గురువారం ప్రకటించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో కూడా అవే ఖాతాలు యాక్టివ్?గా ఉన్నాయని తెలిపారు. విద్యార్థులను రెచ్చగొట్టే ఉద్దేశంతో వదంతులు, తప్పుడు పోస్ట్‌లు, ఎడిట్ చేసిన వీడియోలు ప్రస్తుత పరిస్థితులను దుర్వినియోగం చేస్తున్నాయని ఒక పోలీసు అధికారి పేర్కొన్నారు.

**రంగంలోకి అదనపు బలగాలు**

నీట్ పేపర్ లీకేజీపై దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద విద్యార్థుల ఆందోళనలు కొనసాగుతున్న వేళ కేంద్ర ప్రభుత్వం భద్రతా చర్యలను ముమ్మరం చేసింది. విద్యార్థుల నిరసన దృష్ట్యా భద్రతను పెంచేందుకు ఛత్తీస్‌గఢ్ నుంచి 10 సీఆర్‌పీఎఫ్ కంపెనీల బలగాలను రంగంలోకి దించనుంది. వీళ్లని దిల్లీకి రప్పించేందుకు కేంద్రం అన్ని ఏర్పాట్లు చేసిందని అధికార వర్గాలు తెలిపాయి. భద్రత పెంచేందుకు ఈ వారంలో బంగాల్ నుంచి 20 సీఆర్‌పీఎఫ్ కంపెనీల బలగాలను కేంద్రం రప్పించింది.

**స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పటిష్ఠ బందోబస్తు**

అటు సాధారణంగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దిల్లీ విధుల్లో చేరే సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ కూడా ముందుగానే దిల్లీకి చేరుకోవాలని అధికారులు ఆదేశించారు. రానున్న కొన్ని రోజుల్లో సుమారు 150 సీఏపీఎఫ్? కంపెనీలను దిల్లీలో మోహరించనున్నారు. ఇప్పటికే పోలీసులకు శాంతిభద్రతల విధుల్లో సహాయం చేసేందుకు సుమారు 100 సీఏపీఎఫ్? కంపెనీలు దిల్లీలో అందుబాటులో ఉన్నాయి. వీటితో పాటుగా మూడు ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ యూనిట్లు, ఇతర సాయుధ బలగాలను కూడా రంగంలోకి దించారు. మరోవైపు, భద్రతా కారణాల దృష్ట్యా దిల్లీ మెట్రో భద్రతా సిబ్బంది సెలవులను అధికారులు రద్దు చేశారు.

**నిరసన ప్రదేశంలో అంటువ్యాధుల ముప్పు**

ఇదిలా ఉండగా, జంతర్ మంతర్ నిరసన ప్రదేశంలో అంటువ్యాధుల ముప్పు పొంచి ఉందని, చాలా మంది నిరసనకారులు తలనొప్పి, గొంతు నొప్పితో బాధపడుతున్నట్లు స్థానిక వైద్యులు తెలిపారు. తీవ్రమైన ఎండ, అధిక తేమ, భారీ జనసమూహం వల్ల చాలా మంది వైరల్ ఇన్ఫెక్షన్లు, డీహైడ్రేషన్, ఇతర ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. చాలా మంది బహిరంగ ప్రదేశాల్లో నేలపైనే నిద్రిస్తున్నారని, దీనివల్ల ఇన్ఫెక్షన్ ముప్పు పెరుగుతోందని తెలిపారు.

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు కేంద్రం నో?



నీట్ పేపర్ లీక్ వివాదం నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలంటూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో విద్యార్థులు ఆందోళనలు ఉద్ధృతం చేసినప్పటికీ, ఆయన రాజీనామాకు కేంద్ర ప్రభుత్వం సుముఖంగా లేదని తెలుస్తోంది. ఈ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తి లేదని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. “రాజీనామా చేయడం చాలా తేలికైన నిర్ణయం. కానీ ప్రజలు మాకు అధికారం ఇచ్చింది బాధ్యతలను నిర్వర్తించడానికే తప్ప, పారిపోవడానికి కాదు. మేము వ్యవస్థను ప్రక్షాళన చేస్తాం” అని ఉన్నత స్థాయి ప్రభుత్వ వర్గాలు వెల్లడించినట్లు ఆంగ్ల మీడియాలో కథనాలు వెలువడ్డాయి. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ)లో నెలకొన్న వ్యవస్థాగత సమస్యలను పరిష్కరించడం, పేపర్ లీక్ ముఠాలపై కఠిన చర్యలు తీసుకోవడంపైనే ప్రస్తుతం ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారించిందని ఆ వర్గాలు పేర్కొన్నాయి. శుక్రవారం జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తున్న సీజేపీ విద్యార్థులతో కేంద్ర ప్రభుత్వం రెండో విడత చర్చలు జరిపింది. ప్రభుత్వ ప్రతినిధులుగా కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్ ఈ చర్చల్లో పాల్గొన్నారు. ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించడం, శాంతియుత నిరసనకారులపై నమోదైన కేసులను ఉపసంహరించుకోవడం వంటి అంశాలకు సూత్రప్రాయంగా అంగీకరించిన ప్రభుత్వం, మంత్రి రాజీనామా విషయంలో మాత్రం శనివారం మధ్యాహ్నం వరకు గడువు కోరినట్లు కాక్రోచ్ జనతా పార్టీ తెలిపింది. అయితే, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు ఆందోళనలు విరమించే ప్రసక్తే లేదని సీజేపీ నేతలు అశుతోష్ రాంకా, అభిజీత్ దీప్కే తేల్చి చెప్పారు. ఇదిలా ఉండగా, కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి వినీత్ జోషిని బదిలీ చేసి, కీలక విభాగాల్లో కొత్త అధికారులను నియమించింది. మరోవైపు, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఇతర విద్యా సంబంధిత అంశాలపై సోషల్ మీడియాలో చురుకుగా వ్యవహరిస్తూనే, పేపర్ లీక్‌లకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలను షేర్ చేస్తున్నారు.

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం జాతీయ దినపత్రిక



# యువత పోరాటాన్ని మలినం చేయొద్దు

-మొదటిపేజీ తరువాయి

పోరాటానికి సంఘీభావంగా ఇందిరాపార్క్ వద్ద బీఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమం చేపట్టింది. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ధర్నాలో పాల్గొని విద్యార్థులకు మద్దతుగా సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

రాజకీయ అజెండాలతో యువత పోరాటాన్ని మలినం చేయవద్దని కేటీఆర్ హితవు పలికారు. ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన దాడులు చూస్తే బాధేస్తుందన్నారు. 'మోదీ, అమిత్‌షా కుర్చీలు అడిగారా అధికారం కోరారా? రాజీనామా చేసి ప్రభుత్వాన్ని అప్పగించాలని యువత కోరారా? అన్యాయం జరిగిన విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు' అని కేటీఆర్ పేర్కొన్నారు. విద్యార్థులకు న్యాయం జరగాలని సోనమ్ వాంగ్‌చుక్ నిరాహార దీక్ష చేపట్టారన్నారు. జవాబుదారీతనం, విద్యా విధానంలో సంస్కరణలు చేపట్టాలని కోరుతూ ఆయన నిరసన చేపట్టారని కేటీఆర్ తెలిపారు. నిరసనలను మీడియా చూపకపోయినా జెన్ జీ సోషల్ మీడియా దేశం మొత్తాన్ని కదిలించిందన్నారు.




**పీఎం మోదీకి భయపడి సీఎం రేవంత్ కొట్లాడటం లేదు**

ఢిల్లీలో ఇంత జరుగుతుంటే సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ వెళ్లి దాక్కున్నారని కేటీఆర్ విమర్శించారు. దేశం అంతటా మోదీ, ధర్మేంద్ర ప్రధాన్‌ను ప్రశ్నిస్తుంటే రేవంత్ రెడ్డి ఇక్కడ కేసీఆర్, కేసీఆర్ అని అంటున్నారని ఎద్దేవా చేశారు. పేపర్‌లీక్‌కు తనకు సంబంధం అని మాట్లాడితే లీగల్ నోటీసులు పంపించినట్లు వివరించారు. రేవంత్ రెడ్డి తన ఆరోపణ రుజువు చేసి ఇదే ఇందిరాపార్క్ వద్ద తనను ఉరితీయవచ్చని కేటీఆర్ సవాల్ విసిరారు. మోదీకి భయపడి రేవంత్ రెడ్డి కొట్లాడటం లేదని ఎద్దేవా చేశారు.

"ఎవరితో పెట్టుకోకూడదో వారి తోనే(జెన్ జీ) మోదీ పెట్టుకున్నారు. ఆయన జాగ్రత్త పడాలి. యువత తలచుకుంటే కొద్ది రోజుల క్రితమే నేపాల్‌లో ప్రభుత్వం కుప్పకూలింది. శ్రీలంకలో దేశం విడిచి వెళ్లే వరకు ఉరికిచ్చి కొట్టారు. పిల్లలు ఉద్యమం చేస్తుంటే దేశ ద్రోహులు అని ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. ఉడుత ఊపులు, ఐటీ, సీబీఐ, ఈడీకి ఈ జనరేషన్ భయపడదు. పొట్టు పొట్టు ఆకలితో ఉన్న జెన్ జీ మెట్టు మెట్టు ఎక్కుతారు. తల్లిదండ్రులకు కూడా చెప్పకుండా పిల్లలు ఢిల్లీ వెళ్లి అద్భుత పోరాట పటిమ కనబరుస్తోంది. ఢిల్లీలో జరిగిన పరిణామాలు చూస్తే ఎవరూ చలించకుండా ఉండరు. సోనమ్ వాంగ్‌చుక్, విద్యార్థులు గాంధేయ మార్గంలో నిరసన తెలుపుతుంటే ఎందుకు పోలీసుల దాష్టీకం"–కేటీఆర్, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు

**మోదీపై పోరాడుతుంటే చోటాభాయ్‌కు ఎందుకు కోపం**

తమ పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు మొత్తం బీఆర్ఎస్ పార్టీ విద్యార్థులకు సంఘీభావంగా వచ్చిందని, ఈ విషయంలో ఎలాంటి రాజకీయం లేదని కేటీఆర్ అన్నారు. ధర్మేంద్ర ప్రదాన్? రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై పెట్టిన కేసులు వెంటనే విత్?డ్రా చేయాలన్నారు. మోదీ ప్రభుత్వంపై కొట్లాడేందుకు తాము వస్తుంటే ఇక్కడ చోటాభాయ్?కు ఎందుకు కోపమని కేటీఆర్ ప్రశ్నించారు. యూత్? కాంగ్రెస్ వాళ్లు తన కారుకు అడ్డుపడ్డారన్నారు. ఢిల్లీలో ధర్నా చేస్తున్న పిల్లల్ని కొడుతుంటే రేవంత్ రెడ్డి ఎందుకు నోరుమెదపట్లేదని ప్రశ్నించారు.

## రోడ్డు భద్రతకు ప్రత్యేక బ్యూరో

-మొదటిపేజీ తరువాయి

పలు కీలక సూచనలు చేశారు. ప్రతి రెండు లేదా మూడు నెలలకోసారి ట్రాఫిక్ క్రమబద్ధికరణకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించాలని చెప్పారు. ట్రాఫిక్ వ్యవస్థలో నిబంధనలకన్నా క్రమబద్ధికరణపై ఎక్కువగా దృష్టి సారించాలని, వాతావరణంలో వచ్చే మార్పులు, కార్యాలయాల పనివేళలు, రద్దీ సమయాలు, స్థానిక సంస్కృతిని దృష్టిలో పెట్టుకుని ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. కొత్తగా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడానికి ముందే ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు అవసరమైన అధ్యయనం జరగాలని చెప్పారు. ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రమాదాలు జరగకుండా నియంత్రణ చర్యలు పటిష్టం చేయాలని, ఓఆర్ఆర్‌పై ఇష్టానుసారం వాహనాలు నిలపకుండా నిరంతర పర్యవేక్షణ జరగాలని ఆదేశించారు. హైదరాబాద్ నగరంలో స్మార్ట్ సిగ్నలింగ్ విధానంపై సమగ్రంగా అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. సిగ్నల్ ఫ్రీ వ్యవస్థను తీసుకురావడానికి అవసరమైన చోట్ల అండర్‌పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్‌లను నిర్మించాలని, సాధ్యమైనంత వరకు సిగ్నళ్ల వద్ద ట్రాఫిక్ నిలిచిపోకుండా వాహనాల రాకపోకలు నిరంతరాయంగా కొనసాగేలా చూడాలని సూచించారు.

**డ్రగ్స్‌పై విద్యా సంస్థలకు బాధ్యత అప్పగించాలి**

'డ్రగ్స్ నిరోధంపై ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి సారించింది. మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు కఠిన నిబంధనలు తీసుకురావాలి. విద్యా సంస్థల్లో డ్రగ్స్ నియంత్రణకు సంబంధించి సంస్థల యాజమాన్యాలను బాధ్యుల్ని చేయాలి. క్యాంపస్ లోపల డ్రగ్స్‌కు సంబంధించి ఏ ఘటనకైనా యాజమాన్యాలనే బాధ్యుల్ని చేయాలి. క్యాంపస్ బయట జరిగే కార్యకలాపాలు గుర్తించి సమాచారాన్ని అందించే వ్యవస్థను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలి. విద్యాసంస్థలకు అధికారంతో పాటు బాధ్యతను అప్పగించాలి. విద్యార్థుల ప్రవర్తనలో మార్పులను గుర్తించేందుకు యాజమాన్యాలు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసుకునేలా చూడాలి..'అని సీఎం చెప్పారు.

**సమాచారం కోసం టోల్ ఫ్రీ నంబర్**

'డ్రగ్స్‌కు సంబంధించి సమాచారం అందించేందుకు విద్యాసంస్థల ఆవరణలో టోల్ ఫ్రీ నంబర్, ప్రత్యేక క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలి. డ్రగ్స్‌ను గుర్తించడం, మాని?పంచడం, శిక్షించడం అన్న మూడు దశలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలి. డ్రగ్స్ స్వీకరించి పట్టుబడితే డీ అడిక్షన్ సెంటర్‌కు తరలించాలి. తరచూ పట్టుబడితే కఠినంగా శిక్షించే అంశాన్ని పరిశీలించండి. డ్రగ్స్ విషయంలో కఠినంగా వ్యవహరించేందుకు అవసరమైతే చట్టాన్ని రూపొందించే అంశంపై అధ్యయనం చేయండి..'అని ముఖ్యమంత్రి ఆదేశించారు. సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు పి.సుదర్శన్‌రెడ్డి, కె.రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## దూరంగా నిర్మిస్తే నిరుపయోగమే!

-మొదటిపేజీ తరువాయి



ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఇబ్బందులు తలెత్తడంతో పాటు అవి నిరుపయోగంగా మారే అవకాశం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. ప్రజల పని ప్రదేశాలకు దగ్గరగా, జనావాసాల పరిధిలోనే ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తే నిరుపేదలు జీవనోపాధి కోల్పోకుండా ఉంటారని తెలిపారు.

**తొలి విడతలో 7680 ఫ్లాట్ల నిర్మాణం**

క్యూర్ ఏరియాలోని పలు నియోజకవర్గాల్లో 528 చదరపు అడుగుల విస్తీర్ణంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ఇప్పటికే లాంఛనంగా ప్రారంభించారు. తొలి దశలో 17 నియోజకవర్గాల్లో 7,680 ఫ్లాట్లు నిర్మించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. రాజేంద్రనగర్, మహేశ్వరం, శేరిలింగంపల్లి, ఇబ్రహీంపట్నం, మల్కాజ్‌గిరి, నాంపల్లి, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, కార్వాన్, బహదూర్‌పురా, అంబర్‌పేట్, కూకట్‌పల్లి, మేడ్చల్, కుత్బుల్లాపూర్, సనత్ నగర్, సికింద్రాబాద్ కంటోన్మెంట్, మలక్‌పేట్ నియోజకవర్గాల్లో ప్రభుత్వం తొలి విడతలో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించనుంది.

**ఖాళీ స్థలాలను వేగంగా గుర్తించండి**

మిగతా నియోజకవర్గాల్లోనూ ఖాళీ స్థలాలను గుర్తించే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. సమావేశంలో హైదరాబాద్ జిల్లా ఇన్?ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, డీజీపీ సీవీ ఆనంద్, సీఎం ముఖ్య కార్యదర్శి ఎన్ శ్రీధర్, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, వి.శేషాద్రి, హెచ్?ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపీ గౌతమ్, కలెక్టర్ ప్రియాంక ఆల, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అల్పాదాయ వర్గాలకోసం నిర్మించనున్న ఇందిరమ్మ ఇళ్లకోసం ఈనెల 21 నుంచి ఆగస్టు 10 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. మీ సేవ కేంద్రాలు, మీ సేవ వెబ్‌సైట్, వాట్సాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని హౌసింగ్ బోర్డు తెలిపింది. రూ.100 దరఖాస్తు ఫీజుతో పాటు రూ.10 వేల డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుంది. ఒక వేళ ఫ్లాట్ రాకపోతే రూ.10 వేలు తిరిగి ఇస్తామని, వస్తే లబ్ధిదారుల వాటాలో తగ్గిస్తామని సర్కారు వెల్లడించింది.

**లబ్ధిదారులకు అవసరమైన అర్హతలు :**

కనీసం పదేళ్ల నుంచి క్యూర్ పరిధిలోనే నివసించి ఉండాలి.
వార్షిక కుటుంబ ఆదాయం మొత్తం రూ.6 లక్షల వరకే ఉండాలి.
సొంత ఇళ్లు, ఫ్లాట్ లేదా ప్లాటు ఉండకూడదు.
ప్రస్తుతం నివసిస్తున్న నియోజకవర్గంలోనే ఇంటి కోసం దరఖాస్తు చేసుకోవాలి.
గతంలో ప్రభుత్వం నుంచి ఎలాంటి గృహ ప్రయోజనం పొంది ఉండకూడదు.
లబ్ధిదారులకు మొత్తం రూ.11 లక్షల్లో స్థలంతో పాటు రూ.5 లక్షల రాయితీని ప్రభుత్వం ఇస్తుంది. రూ.6 లక్షలను మాత్రం లబ్ధిదారులు చెల్లించాలి.

# తెలంగాణపై ఎల్‌నినో పడగ

-మొదటిపేజీ తరువాయి

నమోదైందని వ్యవసాయ శాఖ వెల్లడించింది. వర్షాకాలం ప్రారంభమై 53 రోజులు కావొస్తున్నా, కేవలం 27 రోజులు మాత్రమే వర్షాలు పడ్డాయి. గురువారం వరకు రాష్ట్రంలో సగటు వర్షపాతం 287.6 మిల్లీమీటర్లకు 217.4 మిల్లీమీటర్ల (24 శాతం) లోటు నమోదైంది. ఈ కారణంగా మొత్తం 1,32,38,446 ఎకరాల సాధారణ సాగు విస్తీర్ణంలో 67,78,234 ఎకరాల్లోనే పంటలు వేశారు. ఈ మేరకు రాష్ట్రంలో వానాకాలం సీజన్? స్థితిగతులపై వ్యవసాయ శాఖ గురువారం ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. వాటి వివరాలు ఇలా ఉన్నాయి.



**సీజన్‌లో తగ్గిన వరి సాగు**

రాష్ట్రంలో మొత్తం 621 మండలాలకు 39 చోట్ల అధికం, 183లో సాధారణ వర్షం పడగా, 360 మండలాల్లో లోటు, 39 మండలాల్లో భారీ లోటు ఉంది. నీటి లభ్యత ఇతర అంశాలను పరిగణనలోనికి తీసుకుంటే ఈ సీజన్?లో వరి సాగు భారీగా తగ్గుతుంది. మొత్తం 65,95,645 ఎకరాలకు 38,51,214 ఎకరాల్లోనే సాగవుతుంది.

**ఈ ఏడాది 23 శాతం మాత్రమే**

గతేడాది అంటే 2025 సంవత్సరం వర్షాకాలంలో 1,39,28,853 ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. ఈసారి 1,07,08,617 ఎకరాలకే పరిమితమయ్యే అవకాశముంది. గత ఏడాదితో పోలిస్తే 23.12 శాతం విస్తీర్ణంలో అంటే 32,20,236 ఎకరాల్లో పంటలు తగ్గుతాయి. గత సీజన్?తో పోలిస్తే ఈ వర్షాకాలంలో 48.66 శాతం పంటల విత్తనాలు మాత్రమే వేశారు.

ఇటీవల ఇన్‌ఛార్జి మంత్రులు నిర్వహించిన సమీక్షా సమావేశాల్లో వచ్చిన సూచనలను వ్యవసాయ శాఖ తన నివేదికలో రూపొందించింది. వర్షాభావం నేపథ్యంలో వరికి బదులు తక్కువ నీటితో సాగయ్యే చిరుధ్యాన్యాలు, పప్పుధాన్యాలు, మక్కలు, ఉద్యాన పంటలు, నూనె గింజల పంటలను ప్రోత్సహించాలి. ఆయిల్‌పామ్ సాగుకు అనుకూల ప్రాంతాలను గుర్తించాలి.

ఆలస్యంగా వర్షాలు కురిసిన ప్రాంతాల్లో స్వల్పకాలిక పంట రకాలను సూచించాలి. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను సకాలంలో సరఫరా చేయాలి.

బిందు, తుంపర్ల వంటి సూక్ష్మ నీటి పారుదల విధానాలను విస్తృతంగా అమలు చేయాలి. వర్షపు నీటి సంరక్షణకు సేద్యపు కుంటలు, ఇంకుడు గుంతల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి. చెక్‌డ్యామ్‌లను బాగు చేయాలి. భూగర్భ జలాల వినియోగాన్ని క్రమబద్ధీకరించాలి.

ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను రైతులకు జిల్లా వద్ద అందుబాటులో ఉంచాలి. మండల స్థాయిలో అత్యవసర విత్తన నిల్వలను నిర్వహించాలి.

వ్యవసాయ, ఉద్యానశాఖల అధికారులు రైతులకు గ్రామస్థాయిలో ప్రత్యక్ష సాంకేతిక సలహాలు అందించాలి. వ్యవసాయ, ఉద్యాన, పశు సంవర్ధక, నీటి పారుదల శాఖల మధ్య సమన్వయాన్ని పెంచాలి. మండల స్థాయిలో ప్రత్యేక కంట్రోల్? రూమ్?లు ఏర్పాటు చేసి రైతుల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలి.

**462 మండలాల్లో లోటు వర్షపాతం**

ఎల్‌నినో ప్రభావంతో నేల తడారిపోవడంతో నాటిన విత్తనాలు నేలలోనే మాడిపోతున్నాయి. మొలకొచ్చినవి నేల వాలుతున్నాయి. రాష్ట్రంలో 78 మండలాల్లో ఇప్పటి వరకు చుక్క వాన పడలేదు. మొత్తం 462 మండలాల్లో లోటు వర్షపాతం కొనసాగుతోంది. రాష్ట్రంలో 133 మండలాల్లో సాధారణ స్థాయి నెలకొంది. జూన్? 1 నుంచి జులై 19 వరకు 254.3 మి.మీటర్ల సాధారణ వర్షపాతం కురవాల్సి ఉండగా, 170.7 మి.మీ మాత్రమే కురిసింది. ములుగు మినహా మిగిలిన జిల్లాల్లో 33 శాతం లోటు వర్షపాతం నమోదైంది. గతేడాది వానాకాలంలో జులై 19 నాటికి 204.3 మి.మీ.లు కురిసింది. ఈసారి 13 శాతం లోటు నమోదైంది.

# పురానాపూల్ వంతెనకు కొత్త హంగులు

భాగ్యనగరం అనగానే గుర్తొచ్చేది కులీ కుతుబ్ షాహీ–భాగమతిల ప్రేమ. వారి ప్రేమకు గుర్తుగానే పాతబస్తీని కొత్త నగరానికి కలుపుతూ మూసీనదిపై నిర్మించిన తొలి వంతెన పురానాపూల్. భాగ్యనగర వాసులు ప్రేమగా ప్యారానాపూల్ అని పిలిచే ఈ వారధికి 448 ఏళ్ల చరిత్ర ఉంది. శతాబ్దాలుగా మూసీ నది వరదలను తట్టుకొని ఠీవీగా నిలబడింది. ఇన్నేళ్లు ఎన్నో ఆటుపోట్లను తట్టుకున్న ఈ వంతెన పాలకుల నిర్లక్ష్యంతో శిథిలావస్థకు చేరింది. ఈ సమస్యపై దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం పురానాపూల్ వంతెనకు కొత్త సొబగులు అద్దాలని నిర్ణయించింది. మూసీనది పునరుజ్జీవంలోభాగంగా సుమారు 10 కోట్ల రూపాయలతో ఈ వంతెనకు కొత్త హంగులు అద్దేందుకు సిద్ధమైంది.

**ప్రేమ వంతెనగా పేరుపొందిన పురానాపూల్ బ్రిడ్జ్**

భాగ్యనగర ఆనవాళ్లల్లో ప్రేమ వంతెనగా పేరుపొందిన పురానా పూల్ వంతెనను పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మూసీ నది పునరుద్ధరణలో భాగంగా మూసీ నదిపై నిర్మించిన తొలి వంతెన కాలగర్భంలో కలిసిపోకుండా ఉండాలనే ఉద్దేశంలో దానిని మరింతగా ఆధునీకరించి భవిష్యత్తు తరాలకు అందించాలని యోచిస్తోంది.

**రెండు నగరాలను కలుపుతూ మూసీనదిపై తొలి వంతెన**

1578లో ఈ వంతెనను కుతుబ్?షాహీలు నిర్మించారు. మూసీ నదికి రెండు వైపులా ఉన్న నగరాన్ని అనుసంధానం చేసేందుకు ఈ వారధి ప్రముఖ పాత్ర పోషించింది. భాగమతి ప్రేమకు గుర్తుగా మహ్మద్? కుతుబ్?షాహీ ఈ వంతెనను నిర్మించారు. అంటే ఈ వారధిని నిర్మించి సుమారు 448 సంవత్సరాలు గడుస్తోంది.

**ఇప్పటికీ మూసీ నదిపై దర్శనం**

నాలుగు శతాబ్దాల నాటి ఈ చారిత్రక సంపదగా ఇప్పటికీ మూసీ నదిపై దర్శనమిస్తోంది. ఈ వంతెన పొడవు 600 మీటర్లు, వెడల్పు 35 అడుగులతో, నది అడుగు నుంచి 54 అడుగుల ఎత్తున, 22 ఆర్చిలతో దీనిని నిర్మించారు.

**నాటి ఇంజినీర్ల ప్రతిభ**

నేటి ఆధునిక కాలంలో నిర్మించిన నిర్మాణాలు కేవలం పదుల సంవత్సరాల్లోనే కూలుతున్నాయి. అయితే వందల ఏళ్లు గడుస్తున్నా ఈ వంతెన చెక్కుచెదరకుండా ఉండటం నాటి ఇంజినీర్ల ప్రతిభకు అద్దం పడుతోంది.

**గోల్కొండ నుంచి హైదరాబాద్‌కు రాకపోకలు**

ఈ నిర్మాణం పూర్తయినప్పటి నుంచి గోల్కొండ నుంచి హైదరాబాద్?కు రాకపోకల కష్టాలు తప్పాయి. దీంతో వాణిజ్యానికి , నగర అభివృద్ధికి ఈ మార్గం ఎంతగానో దోహదపడింది. కాలం గడుస్తున్న కొద్దీ క్రమంగా ఇది శిథిలావస్థకు చేరుకుటోంది. గత పాలకుల నిర్లక్షంగా వ్యవహరించడంతో చారిత్రక ఆనవాళ్లు కోల్పోయే ప్రమాదంలో పడింది. ప్రస్తుతం ఈ వంతెన చిరు వ్యాపారులకు అడ్డాగా మారింది. వంతెన కిందిభాగమంతా పిచ్చి మొక్కలు దర్శనమిస్తున్నాయి. పెరిగన మొక్కల కారణంగా వంతెన కిందిభాగంలోని రాళ్లకు, కాంక్రిట్?కు పగుళ్లు ఏర్పడే ప్రమాదముంది.

**వాహనాల రాకపోకలను పూర్తిగా నిషేంధం**

ఈ పరిస్థితులు నెలకొనడంతో పాటు చిరు వ్యాపారులకు అడ్డాగా మారడంతో కేవలం ద్విచక్రవాహనాలకు మాత్రమే దానిపై వెళ్లేందుకు అనుమతినిస్తున్నారు. భవిష్యత్తులో దీనిపై వాహనాల రాకపోకలను పూర్తిగా నిషేంధించనున్నారు.


**పాతబస్తీ సంస్కృతి ప్రతిబింబించేలా**

వంతెన పునరుద్ధరణలో భగాంగా పర్యాటక శాఖ ప్రణాళికను రూపొందించింది. వంతెన సమీపంలో అత్యాధునిక సదుపాయాలను కల్పించనుంది. బ్రిడ్జిపై కూర్చొనేందుకు బెంచీలను ఏర్పాటు చేయనుంది. మూసీ నది అందాలు, పాతబస్తీ సంస్కృతి ప్రతిబింబించేలా ప్రత్యేక వ్యూపాయింట్లను ఏర్పాటు చేయనుంది. వంతెన రూపం రాత్రి సమయంలో సుందరంగా కనిపించేలా ప్రత్యేక లైట్లు ఏర్పాట్లు చేయనుంది. వాకింగ్ ట్రాక్‌లను కూడా అభివృద్ధి చేయనుంది.



**వంతెనకు పూర్వ వైభవం**

రసాయన సాంకేతికను వినియోగించి వందల ఏళ్లనాటి చరిత్ర కనుమరుగు కాకుండా జాగ్రత్తలు తీసుకొని భవిష్యత్ తరాలకు అందించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో పురానాపూల్? వంతెన పాతకాలం నాటి జ్ఞాపకాలను గుర్తుచేస్తుందా? గత వైభవాన్ని సంతరించుకుంటుందా లేదా అనేది చూడాలి.



# అజ్ఞాతం వైపు ప్రయాణం

నారా రోహిత్ నటిస్తున్న సైకలాజికల్ హారర్ థ్రిల్లర్‌కి 'కపాలి' అనే టైటిల్‌ని ఖరారు చేశారు. ఉపశీర్షిక. హన్సిక మోత్వాని కథానాయిక. రామ్ గన్ని దర్శకుడు. కళ్యాణ చక్రవర్తి మంథినా,భానుకిరణ్ ప్రతాప నిర్మాతలు. శనివారం నారా రోహిత్ పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌తో పాటు టైటిల్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఇంటెన్స్ ఎమోషన్స్‌తో కనిపిస్తున్న నారా రోహిత్‌ని ఈ పోస్టర్‌లో చూడొచ్చు. కనిపించని ఓ శక్తితో పోరాడుతున్నట్టు ఈ పోస్టర్‌లో ఆయన కనిపిస్తున్నాడు. ఆయన తలపై కిరీటంలా కనిపిస్తున్న వంకర చెట్టు కొమ్మలు కథలోని మిస్టికల్ కనెక్షన్‌ని సూచిస్తున్నాయి. నేపథ్యంలో కనిపిస్తున్న ప్రాచీన చిహ్నాలతో కూడిన డిజైన్ క్షుద్రశక్తులు, పురాణ నేపథ్యాన్ని, పోస్టర్‌లో ఎర్రటి కళ్ళతో కనిపిస్తున్న భయానక స్త్రీ రూపం అతీంద్రియ శక్తిని సూచిస్తున్నాయి. పోలీసులకు, అతీంద్రియ శక్తులకు మధ్య సాగే పోరాటమే ఈ సినిమా కథాంశమని పోస్టర్ చెబుతున్నది. ఈ చిత్రానికి సమర్పణ: విజయ్‌కృష్ణ లింగమనేని, నిర్మాణం: సప్తఅశ్వ మీడియా వర్క్స్.




## 'రామాయణ' సాంకేతికంగా ఓ సవాల్

దేశంలోనే అత్యంత భారీగా తెరకెక్కుతున్న చిత్రం.. పాన్ ఇండియా పౌరాణిక దృశ్యకావ్యం 'రామాయణ'. రణబీర్‌కపూర్ రాముడిగా, సాయిపల్లవి సీతగా, కన్నడ అగ్ర నటుడు యశ్ రావణుడిగా, కాజల్ మండోదరిగా, సన్నీడియోల్ హనుమంతుడిగా ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి నితేశ్ తివారీ దర్శకుడు. నమిత్ మల్హోత్రా రెండు భాగాలుగా నిర్మిస్తున్న ఈ ఫ్రాంచైజీలోని తొలి భాగం ఈ ఏడాది దీపావళికి విడుదల కానున్నది. ఈ సందర్భంగా ఈ సినిమా గ్లోబల్ ప్రమోషన్స్ జోరందుకున్నాయి. అమెరికాలో జరుగుతున్న 'శాన్ డియాగో కామిక్-కాన్ 2026' వేడుకల్లో ఈ సినిమా బృందం సందడి చేసింది. ఇందులో భాగంగా ఇందులో రాముడిగా నటిస్తున్న రణ్‌బీర్ కపూర్‌పై రావణపాత్రధారి యశ్ ప్రశంసలు కురిపించారు. 'రాముడి పాత్ర పోషించడం చాలా కష్టం. భావోద్వేగాలతో కూడుకున్న పాత్ర అది. రణబీర్ ఆ పాత్రను చాలా గొప్పగా పోషించాడు. ఈ సినిమా చూసినప్పుడు అతని నిబద్ధత కనిపిస్తుంది. సంకల్పబలం ఉంటే తప్ప ఇలాంటి సినిమాలను నిర్మించలేం. ఈ సినిమా ప్రయాణంలో జీవితానికి కావాల్సిన ఎన్నో విషయాలను తెలుసుకున్నాను. సాంకేతికంగా ఈ సినిమా ఓ సవాల్. మంచి టీమ్ కుదరడంతో అన్నీ కలిసొచ్చాయి. మా శక్తివంచన లేకుండా కృషి చేశాం' అని తెలిపారు యశ్. ఇదిలావుంటే ఈ నెల 24న విడుదల కావాల్సిన ఈ సినిమా ట్రైలర్ వాయిదా పడింది. ట్రైలర్‌ని కూడా అంతర్జాతీయ స్థాయిలో విడుదల చేయాలని సంకల్పించామని, అందుకే వాయిదా వేశామని, త్వరలోనే ట్రైలర్‌ని విడుదల చేస్తామని మేకర్స్ తెలిపారు.

# పురాణ కథకు సై?

'నేను శైలజ, ఉన్నది ఒక్కటే జిందగీ, భర్త మహాశయులకు విజ్ఞప్తి' వంటి చిత్రాలను తెరకెక్కించి, దర్శకుడుగా తనదైన మార్క్‌తో ప్రతిభ చూపారు కిషోర్ తిరుమల. తాజాగా ఆయన ఓ ఉమెన్ సెంట్రిక్ స్టోరీని రెడీ చేస్తున్నారని, పురాణాలకు సంబంధించిన అంశాలు కూడా ఈ కథలో ఉంటాయని సమాచారం. ఈ సినిమాలోని లీడ్ రోల్‌కు సాయి పల్లవిని అనుకుంటున్నారని, ఆమెకు ఇటీవలే కిషోర్ కథ కూడా వినిపించారని తెలిసింది. స్టోరీ లైన్ నచ్చడంతో ఈ సినిమా చేసేందుకు సాయి పల్లవి కూడా ప్రాథమికంగా అంగీకారం తెలిపారట. ఫుల్ స్క్రిప్ట్ పూర్తయ్యాక ఫైనల్ నరేషన్ విని, ఈ చిత్రం చేయడంపై ఓ నిర్ణయం తీసుకోనున్నారట సాయి పల్లవి. మరోవైపు హిందీ 'రామాయణ'లో సీతగా నటించారామె. తమిళంలో ధనుష్ హీరోగా చేస్తున్న సినిమాలో హీరోయిన్ గా నటిస్తున్నారు.



# రణబాలి కోసం కఠోర సాధన

అగ్ర హీరో విజయ్ దేవరకొండ 'రణబాలి' చిత్రం సెప్టెంబర్‌లో ప్రేక్షకుల ముందుకురానుంది. సతీమణి రష్మిక మందన్నతో కలిసి ఆయన నటించిన ఈ సినిమా కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వివాహానంతరం రాబోతున్న తొలి సినిమా అదే కావడం మరింత హైప్‌ని క్రియేట్ చేస్తున్నది. ఈ పీరియాడిక్ డ్రామా కోసం విజయ్ దేవరకొండ గుర్రపుస్వారీ, యుద్ధవిద్యల్లో శిక్షణ తీసుకున్న విషయం తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో విజయ్ దేవరకొండ ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రత్యేకంగా నిలుస్తుందని చెబుతున్నారు. గుర్రపుస్వారీ, కత్తిసాముతో పాటు గన్ షూటింగ్‌లో (ఫైర్‌ఆర్మ్ ఆపరేషన్) ఇంటెన్స్ ట్రెయినింగ్ తీసుకున్నాడట. గుర్రపుస్వారీ చేస్తూనే బందూక్‌ను పేల్చే యాక్షన్ ఘట్టాలపై ఆయన ప్రత్యేక తర్ఫీదును తీసుకున్నాడని సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. పోరాట ఘట్టాలు అత్యంత సహజంగా కనిపించేందుకు శారీరకంగా కఠోర సాధన చేశారని, హెవీ బాడీబిల్డింగ్‌తో ఆయన లుక్స్ ప్రేక్షకుల్ని సర్‌ప్రైజ్ చేస్తాయని చెబుతున్నారు. రణబాలి పాత్ర తాలూకు శారీరక, మానసిక ఉద్వేగాల్ని ప్రతిబింబించేలా యుద్ధ వీరుడిగా ఆయన పాత్ర ప్రతీ ఒక్కరిని ఆకట్టుకుంటుందని అంటున్నారు. 1854-1878 మధ్య బ్రిటీష్ కాలంలో జరిగిన యథార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం: అజయ్-అతుల్, నిర్మాతలు: నవీన్ యెర్నేని, రవిశంకర్, కథ, దర్శకత్వం: రాహుల్ సంకృత్యాన్.



Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223